

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

11 మే 2025 పేజీలు : 08





ప్రజలకు ఉచితంగా ఇవ్వాల్సిన రేషన్ బియ్యం.. అక్రమ రవాణాదారుల భాగోతం విజిలెన్స్ కళ్లకు పట్టింది. పాల వాహనం ముసుగులో మసకబారిన వ్యాన్‌లో రేషన్ బస్తాల రవాణాను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## పాల వాహనం ముసుగులో రేషన్ బియ్యం అక్రమ రవాణా

- విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు అక్కిశెట్టి ఆధ్వర్యంలో మెరుపుదాడి
- 2.5 టన్నుల బియ్యం పట్టివేత

వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

వెంకటాచలం మండలం పోర్టు రోడ్ సమీపంలో విజిలెన్స్ సీఐ శ్రీహరి రావు అక్కిశెట్టి ఆధ్వర్యంలో శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. తిరుపతి నుండి నెల్లూరు వైపుకు వస్తున్న ఏపీ39యూ 00116 నంబర్ గల మిల్క్ వ్యాన్‌ను విజిలెన్స్ అధికారులు ఆపి పరిశీలించగా, అందులో 54 బస్తాలు (ప్రతి బస్తా 50 కేజీలు) రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 2.5 టన్నుల మేర బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీలను విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు అక్కిశెట్టి ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం అత్యంత రహస్యంగా నిర్వహించింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి మరో కీలకమైన వ్యక్తి ఉన్నట్లు సమాచారం అందిందని,

-మిగతా 2లో

## పారిశ్రామికాభివృద్ధే.. ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి అన్ని రకాల వసతుల కల్పిస్తామని, స్థలం సమస్య తలెత్తకుండా ఒకే కాంప్లెక్స్‌లో క్లస్టర్‌లు, యూనిట్లు నెలకొల్పేందుకు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు భగత్‌సింగ్ కాలనీలో 12 కోట్లతో ప్రయోగాత్మకంగా నిర్మించనున్న ఎంఎస్‌ఎంఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్‌కు శనివారం మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోనే 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భగత్‌సింగ్ కాలనీ వాసుల ఆనందానికి అవధుల్లేవన్నారు.



మంత్రి నారాయణ

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని చెప్పారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయించారన్నారు. అన్ని నియోజక వర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, రాష్ట్రంలోనే మొదటి సారిగా నెల్లూరు సిటీలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీకి శంఖుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి షెడ్‌లతో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. పరిశ్రమలు నెలకొల్పాలంటే ఎక్కువ స్థలం, ఫ్యాక్టరీకి అవసరమైన నీరు, విద్యుత్.. ఇలా ఎన్నో రకాల సదుపాయాలు కల్పించాల్సి ఉంటుందన్నారు. భూమి దొరకకుంటే ఫ్యాక్టరీలు పెట్టేందుకు అవకాశం ఉండదని, భూమి కావాలంటే టౌన్‌లకు దూరంగా ఏదొక పల్లెటూరుకు దగ్గరగా వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు. ఒక ఫ్యాక్టరీనో లేదా చిన్న కంపెనీయో స్థాపించాలంటే పట్టణాల్లో ఎక్కడా స్థలం కనబడదని తెలిపారు. అ సమస్యకు పుల్‌స్టాప్ పెట్టేందుకు

-మిగతా 2లో

## మహిళా సాధికారతే.. సీఎం లక్ష్యం



మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు లక్ష్యం అని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 52వ డివిజన్‌లో బీసీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని మంత్రి డాక్టర్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు డివిజన్ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కుట్టు శిక్షకులను వివరాలు అడిగి మంత్రి తెలుసుకున్నారు. మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. జిల్లాలో 4967 మందికి మిషన్‌లు ఇవ్వటంతోపాటు శిక్షణ ఇప్పిస్తున్నామని, వృత్తిలో నైపుణ్యత పెంచేందుకోసం రోజుకి రెండు షిఫ్టుల్లో 72 మందికి ట్రైనింగ్ ఇస్తున్నామని, అందులో ఒక్కొక్కరిపై రూ.21,700లను ప్రభుత్వం వెచ్చిచ్చిందన్నారు. రూ.10.80 కోట్లు కుట్టుమిషన్‌లు, శిక్షణకు నెల్లూరు జిల్లాకు కేటాయించమన్నారు. ఎంఎస్‌ఎంఈ

-మిగతా 2లో

## బీసీ మహిళలను అడ్డుపెట్టి భారీ దోపిడీ !

- ఏ పథకం చూసినా.. అవినీతిమయమే !
- కుట్టుమిషన్ల శిక్షణ పేరుతో రూ.154 కోట్లకు స్కెచ్
- ఐటీ, ఏఐ టెక్నాలజీ పేరు చెప్పి కుట్టుమిషన్లు పంచాడు
- ఆ మిషన్లు ఇచ్చే పేరుతో కోట్లు కొల్లగొడుతున్నారు
- టెండర్ల దశ నుంచి శిక్షణ వరకు ప్రతిదీ అవినీతే !
- జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు సునంద ఆరోపణ




నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ స్కీం రచించినా దాని వెనుక స్కాం తప్పకుండా ఉంటుందని జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు సునందరెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బలహీన వర్గాల మహిళలను

-మిగతా 2లో

# గత ప్రభుత్వంలో టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించింది మీరు కాదా !



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ నాయకులు విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరం రావు, సీనియర్ నాయకులు సుధీర్‌బాబు, యువత నాయకులు పైడి హర్ష, నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రావి విజయ్ యాదవ్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో బిట్రగుంట ఎస్సైగా విధులు నిర్వహించిన బలరాంను అడ్డం పెట్టుకొని మండలంలోని టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. బోగోలు వైసీపీ కన్వీనర్ మండలంలోని 16 పంచాయతీలలో ఒక పంచాయతీ అయినా టిడిపి పార్టీకి మెజార్టీ వస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఛాలెంజ్ విసిరి మాట మార్చలేదా.. మీరు చేసిన సవాళ్లు మర్చిపోయారని, మా నాయకులను పట్టుకొని రౌడీలు అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా ఏ ఒక్క వైసీపీ నాయకులు, కార్యకర్తపై అక్రమ కేసు నమోదు చేయడం కానీ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు కానీ.. మండలంలో ఎక్కడ జరగలేదని తెలిపారు. మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఒక ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చిన వారని, విలువలు తెలిసిన వ్యక్తి కాబట్టి శాంతిని కోరుకుంటున్నారని, వైసిపి ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు బనాయించి, టీడీపీ కార్యకర్తలను, నాయకులను, జర్నలిస్టులను వేధించారని తెలిపారు. విమర్శలు చేసే ముందు అవి వాస్తవాలా.. కదా.. అని తెలుసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాండ్ర రఘురాం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, బోగిరి ప్రభాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆవుల సురేష్, రఫీ, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాల వాహనం ముసుగులో
# రేషన్ బియ్యం అక్రమ రవాణా!



*(మొదటి పేజీ తరువాయి)*

అతని వివరాలను త్వరలో బయటపెడతామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న విజిలెన్స్ అధికారులు.. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న ముఠాను తేల్చేందుకు దర్యాప్తును వేగవంతం చేశారు. రేషన్‌ను దుర్వినియోగం చేయడం పట్ల సహనం ఉండదు. ఉచితంగా పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇలా మోసం చేయడం చట్ట విరుద్ధమని, కఠిన చర్యలు తప్పవు అని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

# పారిశ్రామికాభివృద్దే.. ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

పట్టణాల్లో యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉద్యోగాలు చేసే వారికి కంపెనీలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. అందులోంచి వచ్చిందే ఈ ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ షెడ్ల ఏర్పాటన్నారు. ఫ్లోటెడ్ షెడ్‌కు రెండు, మూడెకరాలు ఉంటే సరిపోతుందని, అందులో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ కడతారని తెలిపారు. వాటిని పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా డివైడ్ చేస్తారన్నారు. ఈ రోజు శంఖుస్థాపన చేసుకున్నది కూడా అలాంటిదేనన్నారు. ఏపీఐఐసీ రెండెకరాల 40 సెంట్లు స్థలం కొనుగోలు చేసి ఈ షెడ్‌ను మొత్తం 12 కోట్లతో జీ ప్లస్–2 విధానంలో ఇక్కడ మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ నిర్మిస్తారని చెప్పారు. ఈ బిల్డింగ్‌లో 26 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రౌండ్ ఫ్లోర్లో 14357 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 యూనిట్లు, ఫస్ట్ ఫ్లోర్లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణంలో 9 యూనిట్లు, సెకండ్ ఫ్లోర్‌లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా డివైడ్ చేస్థామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరుసిటీ, రూరల్‌లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనుకున్నది సాధించే పట్టుదల ఉన్న వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ఆలోచన చాలా మంచిదన్నారు.

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు మంత్రి నారాయణ కృషి చేశారన్నారు. భగత్ సింగ్ కాలనీకి గత ప్రభుత్వ నేతలు ద్రోహం చేస్తే, కాలనీ వాసులకు శాశ్వత ఇంటి పట్టాలతో పాటు, నివాస ప్రాంతంలోనే ఎంఎస్ఎంఈ పార్కు పెట్టి ఉపాధి కల్పించాలని సంకల్పించి మాట నిలబెట్టుకున్న చేతల మంత్రిగా నారాయణ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.



కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఆర్డీవో అనూష, ఏపీఐఐసీ జీఎం ప్రసాద్, జోనల్ మేనేజర్ శివకుమార్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియాబేగం, క్లస్టర్ ఇంచార్జ జాహీర్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే.. సీఎం లక్ష్యం



*(మొదటి పేజీ తరువాయి)*

నడుపుతున్న రమాదేవి ఆర్గనైజేషన్‌ని హైదరాబాద్‌లో పరిశీలించామని, 54వ డివిజన్‌లో రూ.12 కోట్లతో ఎంఎస్ ఎంఈ పార్కు భవనం కడుతు న్నామన్నారు. 26 యూనిట్లలో 100 మందికి అవకాశం కల్పిస్తామని, పరిశ్రమలు వస్తేనే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వైవో నందన్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, కార్పొరేటర్ అస్మమోయినుద్దీన్, ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్, మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇక్బాల్, జనరల్ సెక్రటరీ పాశమోహిద్దీన్, సుధీర్, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలను అడ్డం పెట్టి భారీ దోపిడీ

*(మొదటి పేజీ తరువాయి)*

ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని చెప్పుకుంటూ.. కూటమి ప్రభుత్వం భారీ అవినీతికి తెరదీసిందన్నారు. చంద్రబాబు మాటలకు చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, పేదల పేరుతో సంపద కొల్లగొట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని తెలిపారు. పేదలకు లబ్ధి చేకూర్చినట్టు పైకి చెప్పుకుంటూ.. ఆయన, ఆయన మనుషులు లాభపడతున్నారన్నారు. చంద్రబాబు ఐటీ తెచ్చానని చెప్పుకుంటారు.. ఏఐ టెక్నాలజీ గురించి మాట్లాడతారు.. డ్రోన్లు వాడాలంటాడు.. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలంటాడు. చివరికి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాడు. కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా వారిని ఏ విధంగా ఐటీ ఉద్యోగులను చేస్తాడో అర్థంకాని పెద్ద శేష ప్రశ్న అన్నారు. కుట్టుమిషన్ల పంపిణీ పేరుతో తన అనుచరుల జేబులు మాత్రం బాగానే నింపుతున్నారని పేర్కొన్నారు. రూ.221 కోట్లతో కూటమి ప్రభుత్వం కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందించే పేరుతో చేపట్టిన స్కీమ్‌లో దాదాపు రూ.154 కోట్లకుపైగా దండుకోవడానికి సిద్ధమైందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పిన చంద్రబాబు, ఆ పనులు ప్రారంభించకుండా దోపిడీకి మాత్రం డోర్లు బార్లా తెరిచారన్నారు. 1,02,832 మంది మహిళలకు శిక్షణ కోసం మొత్తం రూ.221.08 కోట్లు కేటాయించారని, ఇందులో కుట్టుమిషన్‌కి రూ.4300, ఒక్కో మహిళకు శిక్షణ కోసం రూ.3 వేలు ఖర్చు చేస్తున్నామని చెప్పారన్నారు. ఈవిధంగా మొత్తం అయ్యే ఖర్చు రూ.75.06 కోట్లేనని, మిగిలిన రూ.154 కోట్లకు మాత్రం లెక్కలే లేవన్నారు. ఒక్కో లబ్ధిదారు పేరు మీద దాదాపు రూ.16 వేల వరకు దోపిడీకి పాల్పడుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. మొబిలైజేషన్ అడ్వాన్సు పేరుతో రూ.25 కోట్లు జేబులో నింపుకుంటున్నారని పేర్కొన్నారు. శిక్షణ పేరుతో 50 రోజుల్లోనే మొత్తం బిల్లులు కింద లాగేసేందుకు పథకం రూపొందించారని, టెండర్ నిబంధనల ప్రకారం బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు టైలరింగ్ శిక్షణ ప్రారంభమైన 15 రోజులకు 33 శాతం, 30 రోజులకు మరో 33 శాతం, 50 రోజులకు మిగిలిన 33 శాతం బిల్లులు చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పూర్తిస్థాయిలో కుట్టు శిక్షణే ప్రారంభం కాలేదని, మొబిలైజేషన్ అడ్వాన్సు కింద రూ.25 కోట్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు రంగం సిద్ధమవుతోందన్నారు. నీకింత.. నాకింత.. రూల్ ప్రకారం ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి బీసీ మహిళలను పావులుగా వాడుకుంటున్నారని, నిబంధనల ప్రకారం ఒక్కో లబ్ధిదారుకి 45 రోజులపాటు దాదాపు 360 గంటల శిక్షణ ఇవ్వాల్సి ఉంటే, కేవలం 135 గంటల మాత్రమే శిక్షణ ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. లబ్ధిదారులకు ట్రైనింగ్ కిట్ కూడా ఇవ్వడం లేదని వివరించారు. కుట్టు శిక్షణ ఇచ్చేందుకు సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, సాంకేతిక కన్సల్టెన్సీ సంస్థ (ఏపీఐటీసీవో)తోపాటు కేంద్ర సంస్థ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన (డీడీయూజీకేవై) ఉన్నాయన్నారు. వీటికి శిక్షణ కేంద్రాలు, శిక్షణ భాగస్వాములు ఉన్నారని, స్కిల్ పోర్టల్స్, అన్ని జిల్లాల్లో పర్యవేక్షణ వ్యవస్థ, సిబ్బంది సైతం ఉన్నారన్నారు. అయినా వాటిని కాదని ఆంధ్రప్రదేశ్ బీసీ సహకార ఆర్థిక సంస్థ ద్వారా స్కీమ్‌ను చేపట్టి భారీ స్కామ్‌కు మార్గం సుగమం చేసుకున్నారన్నారు. ఈ స్కీమ్ రచనలో కీలకపాత్ర పోషించిన ఒక రిటైర్డ్ అధికారికి తగిన ప్రోత్సాహకం ఇచ్చారని సమాచారం ఉందని పేర్కొన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని సిద్ధం చేసిన చంద్రబాబు, టెండర్ల దశ నుంచే చక్రం తిప్పడం మొదలైందన్నారు. ప్రి బిడ్‌లో మొత్తం 65 కంపెనీలు పాల్గొంటే, 56 సంస్థలను ముందే తిరస్కరించారన్నారు. కుట్టు శిక్షణలో విశేష అనుభవంతో పాన్ ఇండియా కంపెనీగా గుర్తింపున్న ఐసీఏ కూడా ఇందులో ఉండటం విచిత్రం అని, టెండర్లలో తక్కువ మొత్తానికి కోట్ చేసిన సంస్థను కాదని.. అంతకంటే ఎక్కువకు కోట్ చేసిన మరో రెండు సంస్థలను కలిపి రంగంలోకి దించారన్నారు. మిగిలిన 9 కంపెనీల్లో 6 సంస్థల టెండర్లను తెరవకముందే తమదైన శైలిలో పక్కకు తప్పించేశారన్నారు. మొత్తం 65 కంపెనీల్లో 62ను తొలగించేశారని, ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందేనని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం తమవారికి శిక్షణ కాంట్రాక్టు అప్పగించడానికి ఇన్ని అడ్డంకులు పెట్టినా తట్టుకుని శ్రీ టెక్నాలజీ తక్కువ మొత్తానికి కోట్ చేసి ఎల్1గా నిలిచిందని, కానీ.. దానిని బెదిరించి 5 శాతం పని మాత్రమే అప్పగించారన్నారు. ఎల్2, ఎల్3గా నిలిచిన సంస్థలకు మాత్రం 95 శాతం పని ఇచ్చారన్నారు. గతంలోనూ ఆదరణ పేరుతో మిషన్ పంపిణీ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మహిళలను వంచించారన్నారు. వైయస్ జగన్ హయాంలో మహిళలను తలెత్తుకుని జీవించేలా పథకాలను రూపొందించారిన, ఈబీసీ నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మ ఒడి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేశారు. బీసీల జీవితాల్లో వెలుగులు నింపితే.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీలను అడ్డం పెట్టుకుని భారీ దోపిడీకి పాల్పడుతోందని తెలిపారు. సమావేశంలో జిల్లా అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు పాల లావణ్య, నెల్లూరు రూరల్ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రమాదేవి, మహిళా నాయకురాళ్లు భషీరా, హైమవతి, నర్మదా పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చేజర్ల చలమారెడ్డి మాధవి దంపతులు ఉభయ కర్తలుగా కార్యక్రమాన్ని జరిపించారు. తిరుపతి వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పరం కోసం సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో ముందుగా ధ్వజస్తంభాన్ని శుద్ధి చేశారు. ధ్వజస్తంభాన్ని అలంకరించి గరుడ చిత్రాన్ని సమాయత్తం చేశారు. అంటే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించేందుకు గరుత్మంతుని పంపుతున్నట్లుగా ఆ గరుడని జెండాను ధ్వజస్తంభం పైకి పంపారు. అంటే దేవతలు అందరికీ ఆహ్వానం అందించి ఆయన స్వామివారి కార్యక్రమాలకు హాజరవుతారని నమ్మకం ధ్వజారోహణ సమయంలో గరుత్మంతునికి ఏర్పాటు చేసే గరుడ ముద్దలను నైవేద్యంగా సమర్పించి ఆ నైవేద్యాన్ని సంతానం లేని మహిళలకు ప్రసాదంగా పంచి పెడతారు. ఆ ప్రసాదాన్ని స్వీకరించిన మహిళలు సంతానవంతులై స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని భక్తులు విశ్వాసం ఈ బ్రహ్మోత్సవాలు జరిగే కాలమంతా ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరిగేందుకు దేవత లందరూ బ్రహ్మోత్సవాలను పరిశీలిస్తుంటారని నమ్మకం భక్తులు ఉద యాన్నే ఆలయానికి చేరి ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో కనులారా దర్శించి సంతానం లేని మహిళలు గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం అంకనపల్లె ఓబుల్‌రెడ్డి గిరిజమ్మ దంపతులు ఉభయకర్తలుగా శేష వాహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త లెక్కల చిన్న కొండారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండల చైర్మన్ చినకొండారెడ్డి మాట్లాడుతూ.. ఈ నీలగిరి పర్వతంపై వెలసి యున్న శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు మహిమాన్వితమైన స్వరూపమన్నారు. కష్టాలలో ఉన్నవారు స్వామివారిని దర్శించి తమ కష్టాలను చెప్పుకున్నట్లయితే తప్పక నెరవేరుస్తారని ఆయన తెలిపారు కష్టాలు తీరిన భక్తులు స్వామివారి ముక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఆలయ బ్రహ్మోత్సవాల



సమయానికి తిరిగి పాలకమండలి చైర్మన్‌గా రావడం ఆ లక్ష్మీనరసింహ స్వామి కరుణాకటాక్షాలేనని ఆయన అన్నారు ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు చొరవతో టూరిజం శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

**దాతలు సహకరించాలి :** ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న గదుల నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆ విధంగా దాతలు ముందుకు వచ్చి గదుల నిర్మాణం జరిగినట్లయితే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

**దేవాదాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యేలు 14న రాక :** స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి ఈ క్షేత్రానికి రానున్నారని ఆయన తెలిపారు. వారి రాక కోసం భక్తులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కార్యక్రమాలను కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులు కావాలని ఆయన కోరారు.

# రూరల్ మండల పరిధిలో ఆధార్ నమోదు కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని ఆధార్ నమోదు ప్రక్రియలో గిరిజనుల పాల్గొనదగిన శాతం పెంచేందుకు ప్రత్యేక ఆధార్ ఎన్‌రోల్మెంట్ క్యాంపులు నెల్లూరు రూరల్ మండలంలోని గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇందుకు సంబంధించి గిరిజనుల ఆధార్ నమోదుకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలతో వారు హాజరుకావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ఆధార్ క్యాంపులు షెడ్యూల్ ప్రకారం 12.05.2025 తేది పెనుబర్తి, కాకుపల్లి, కలివేలపాలెం, మాదరాజు గూడూరు గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. 13.05.2025 తేది పొట్టేపాలెం, కొండ్లపూడి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. 14.05.2025 తేది కొమ్మరపూడి దేవరపాలెం ములముడి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. 15.05.2025 తేది సౌత్ మోపూర్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. 16.05.2025 తేది కందమూరు, ఉప్పుటూరు గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. 17.05.2025 తేది కొత్త వెల్లంటి, పాత వెల్లంటి, సజ్జాపురం, గొల్ల కందుకూరు, ఆమంచర్ల, దొంతాలి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. 12.05.2025 నుంచి 17.05.2025 వరకు ఉదయం 9 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ క్యాంపుల్లో ఆధార్ నమోదు చేయించుకోవాలనుకునే గిరిజనులు, పుట్టిన తేది ధృవీకరణ పత్రం, చిరునామా ధృవీకరణ పత్రం, ఆధార్‌కు అవసరమైన ఇతర పత్రాలతో హాజరుకావాలని తెలియజేశారు.

# సీఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాసరావు

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదయపాలెం సీఐగా ఇటీవల ఆరోపణలు నిమిత్తం ఇక్కడ పనిచేయుచున్న సీఐ శ్రీనివాస్ రెడ్డి బదిలీ కావడం జరిగింది. ఆస్థానములో కె.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. కావలి పట్టణంలో బాధ్యతలు స్వీకరించిన కే.శ్రీనివాసరావు తక్కువ కాలంలోనే ఉన్నత అధికారుల యొక్క ప్రశంసలు పొందారు. మొదటి రోజులలోనే గుట్కా మాఫియా మీద దాడి చేసి లక్షల డబ్బులు దాచి ఉన్న గృహాల్లో వెలికి తీశారు. ప్రభుత్వానికి అప్పజెప్పడం, ఉన్నత అధికారుల ప్రశంసలు పొందడం జరిగింది. అలాగే ఎన్నో హత్యలు, దొంగ తనాలు తన పరిధిలో జరిగినప్పటికీ తక్కువ కాలంలో వారిని పట్టుకొని రికవరీ చేయడం వారిని రిమాండ్‌కు పంపడం జరిగింది. ఒక హత్య కైతే కనీసం ఆధార్ కార్డు పేరు, ఊరు తెలియక పోయినప్పటికీ అత్యంత నైపుణ్యంతో తన సిబ్బంది కలసి ఆ హత్య కేసును చేదించి ముద్దాయిని పట్టుకొని రిమాండ్ పంపడం, ఉన్నత అధికారుల ప్రశంసలు పొందిన వ్యక్తి, లా అండ్ ఆర్డర్ లోను ఇంకా క్రైమ్ లోను ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదని, తను సిబ్బంది అయినా తప్పు చేస్తే చర్యలు తీసుకుంటారని, ఇంకా ఎన్నో వివాదాస్పద సమస్యలను తన నైపుణ్యంతో చాకి చక్యంగా పరిష్కరించేందుకు కృషి చేశారు. అంతేకాకుండా కావలి ఒకటో పట్టణ స్టేషన్ పరిధిలో ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా తను పనిచేసిన రోజులు ప్రశాంతంగా విధులు నిర్వహించడం జరిగింది. వివాదాస్పదం లేకుండా ప్రతి రాజకీయ పార్టీతో మంచి సంబంధాలు కలిగి పరిపాలన సాగించి అందరి మన్ననలు పొందిన వ్యక్తి, అలాగే కరోనా కష్టకాలంలో ఎంతోమంది ప్రజలకు ఉచితంగా వైద్యం కల్పించి ప్రాణాలను కాపాడిన వ్యక్తి అని కూడా తనకు ఆ పేరు ఉంది. అలాగే ఎన్నికలకు



ముందు తిరిగి మరల కావలి రూరల్ స్టేషన్‌కి బదిలీ కావడం జరిగింది. అనంతరం ఎన్నికల తరువాత జరిగిన పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ప్రస్తుతం నెల్లూరు వేదయపాలెం సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

## కోతులతో ప్రజలకు కరెంటు కష్టాలు వర్ణాతీతం

వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని స్థానిక కోపరేటివ్ కాలనీలో శనివారం ఉదయకాలం నుంచి విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి విద్యుత్ అధికారులు కరెంటు లైన్‌ల మీద చెట్లు ఉండడంతో విద్యుత్‌కి అంతరాయం కలుగుతుందని ప్రతినెల చెట్లను తొలగించే కార్యక్రమం జరుగుతుంది. అదే క్రమంలో 10వ తేదీ రెండవ శనివారం కరెంటు లైన్ ఆపి చెట్లను తొలగిస్తున్నారన్నారు. మెయిన్ లైన్ పైన కరెంటు ఇచ్చే సమయానికి చెట్టు మీద ఉన్న కోతి మెయిన్ లైన్ మీదకు దూకడంతో అక్కడ మెయిన్ లైను వైరు తెగి భారీ ప్రమాదం నుండి ప్రజలు బయటపడడం జరిగింది. విషయాన్ని అక్కడే ఉన్న విద్యుత్ లైన్‌మెన్ పాపిరెడ్డి(గ్రహించి త్వరితగతిన కింద సిబ్బందితో హుటాహుటిన ఆ కార్యక్రమాన్ని పూర్తిచేసి ప్రజలకు సకాలంలో విద్యుత్తును అందించి నందుకు, ఆ ఏరియా ప్రజలు వారిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. విద్యుత్ పునరుద్దానికి విద్యుత్ శాఖ జేఎల్ఎం కళ్యాణ్, సుబ్రహ్మణ్యం, లైన్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె. ఖాదరవల్లి, ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ శాఖ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని వారు తెలిపారు.

నూర్ బాషా విద్యార్థినీ, విద్యార్థులకు

## ప్రతిభ పురస్కారాలు : షేక్ సలీం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం నూర్ బాషా కావలి మండల కార్యవర్గ జిల్లా అధ్యక్షులు షేక్ సలీం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 2024-25వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన నూర్ బాషా విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు సహకారంతో బీఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రోత్సాహక బహుమతులను అందజేయుచున్నట్లు తెలిపారు. కావలి మండలం, కావలి డివిజన్ పరిధిలో పదో తరగతిలో 500 మార్కులు ఇంటర్మీడియట్లో 900 మార్కులు పైబడి వచ్చిన నూర్ భాషా విద్యార్థిని విద్యార్థులకు మార్కు లిస్ట్, కుల సర్టిఫికెట్, ఆధార్ కార్డు వివరాలను కావలి మండలం సంబంధించి అధ్యక్షులు షేక్ ఖలీల్‌కు మే నెల 30 తేదీ లోపల అందజేయాలని తెలిపారు. అలాగే వచ్చిన అప్లికేషను పరిశీలించి అనంతరం ప్రతి ప్రోత్సాహకాల బహుమతిని తేదీలను అందరికీ తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర నాయకులు ప్రభుత్వ అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మండల నూర్ బాషా అధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి.. స్వామి వివేకానంద

భారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారు. యువతకు స్ఫూర్తిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి (జనవరి 12) పురస్కరించుకుని ఆయన చెప్పిన గొప్ప మాటల్ని గుర్తుచేసుకుందాం..

# సీఐటీయు ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గులు పోటీలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పర్మినెంట్ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులకు ఆటలు, పాటల పోటీల కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఏసీ నగర్ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణం వద్ద నిర్వహించారు. ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ పాటలు డాన్స్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పోటీలను నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ.. నిరంతరం శ్రమలో పని ఒత్తిడిలో కుటుంబ బాధలలో నిమగ్నమై పనిచేసే ఉద్యోగులు కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అన్నారు. ముందుగా వీర జవాన్ పి.మురళి నాయక్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ సరిహద్దుల్లో శత్రువుల బారి నుండి ప్రజలను దేశాన్ని కాపాడేది వీర జవాన్లని అన్నారు. నెల్లూరు నగర ప్రజల ఆరోగ్యాన్ని వైరస్లతో యుద్ధం చేసి కాపాడే సైనికులు పారిశుద్ధ్య కార్మికులని అన్నారు. ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎల్లవేళలా వారికి అండగా పాలకవర్గం నిలుస్తుందని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ మాట్లాడుతూ కష్టించి పనిచేసే పారిశుద్ధ్య మహిళలలో వున్న అద్భుతమైన ప్రతిభను పోటీల సందర్భంగా వెలికి తేయడం జరుగుతుందని అన్నారు. అందర్నీ ఐక్యంగా ఉంచడం ప్రతి ఒక్కరిలో సోదర భావం పెంపొందించడం లక్ష్యంగా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సీఐటీయు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు పి.సూర్యనారాయణ, ఐద్వానగర అధ్యక్ష కార్యదర్శులు కత్తి పద్మ, ఎన్.వి.సుబ్బమ్మ, సంపూర్ణమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎం.అశోక్, మట్టిపాటి శ్రీనివాసులు, జి.కామాక్షమ్మ, టి.భాగ్యమ్మ జి.కొండమ్మ, టి.సలోమి, మనోజ్, తాళ్లూరి రమేష్, శివ, షఫీ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన : రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో 60 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనున్న భారత్ సింధూర్ ఎంఎస్‌ఎంఈ పార్క్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 60 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్క్ పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా ఉంది పేర్కొన్నారు. అలాగే భవిష్యత్‌లో మరింత విస్తరింప చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందలాది మందికి యువతకు ఉపాధి అవకాశం లభిస్తుంది అని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఆమంచర్ల పార్కు భవిష్యత్ తరాలకు గుర్తుండేందుకు భారత్ సిందూర్ ఎంఎస్‌ఎంఈ పార్క్‌గా పేరు పెట్టామని తెలిపారు. అనంతరం పాకిస్థాన్ ఉన్మాదులు భారతదేశాన్ని ఉగ్రవాదంతో బయపెట్టాలని చూస్తే ఇక్కడ బయపడేవాళ్ళు లేరు, పాకిస్తాన్ భారత దేశంతో అనేక యుద్ధాల్లో ఓడినా బుద్ది రాలేదు.. కేవలం మూడు రోజుల్లోనే భారత దేశ పౌరుషాన్ని పాకిస్తాన్‌కు చూపించారు భారతీయులు, పాకిస్థాన్ పై భారతదేశం పూర్తి స్థాయి యుద్ధం ప్రకటిస్తే ఒక్క రాత్రిలోనే పాకిస్తాన్ ప్రపంచ పటం నుండి తుడుచుపెట్టుకొని పోతుందని తెలిపారు. అలాగే పాకిస్థాన్‌తో యుద్ధంలో అమరుడైన మురళీ నాయక్ త్యాగాన్ని ఎప్పటికి మర్చిపోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం స్థాయి టీడీపీ నాయకులు, మండల టీడీపీ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ, ప్రాధమిక చికిత్సపై అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా స్థానిక క్రిస్టియన్ పేటలోని డాక్టర్ శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్న, ఈ కార్యక్రమానికి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు డాక్టర్ పామూరు శ్రీధర్ అధ్యక్షత వహించగా, విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మానంద మాట్లాడుతూ.. వివిధ రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని, సురక్షితంగా, సకాలంలో దగ్గరలోని ఆసుపత్రికి తరలించడం, ప్రాథమిక చికిత్స చేయడంపై వివరించారు. ఎటువంటి వైద్య పరికరాలు లేకపోయినా అందుబాటులో ఉన్న కర్రలు, దుప్పట్లను స్ట్రెచెర్ గా ఉపయోగించడం, అవికూడా లేనప్పుడు చేతులతోనే ఎత్తుకుని సురక్షిత ప్రాంతానికి చేర్చడం ప్రదర్శనా పూర్వకంగా వివరించారు. గుండె, ఊపిరితిత్తులు ఆగిపోయినప్పుడు 4 నిముషాల లోపల సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసుసైటేషన్) ప్రక్రియ ద్వారా మనిషిని బ్రతికించవచ్చని అన్నారు. ఈ ప్రక్రియను ఆసుపత్రుల సిబ్బందితో పాటు ఇంటికి కనీసం ఒక్కరు నేర్చుకోవాలని లక్ష్మానంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలక మండలి సభ్యులు ఎస్కే అబ్దుల్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శారదని పరామర్శించిన రూరల్ ఇన్‌చార్జ్ ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 38వ డివిజన్ నందు కాలు చిన్న ఫ్యాక్చర్ అయ్యి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, నెల్లూరు రూరల్ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు నాదేండ్ల శారదని నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నెల్లూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పోతురాజు రమాదేవి, ఆర్టిఐ వింగ్ అధ్యక్షుడు సుకుమార్ రెడ్డి, మేధావి విభాగ అధ్యక్షుడు చంద్రమౌళి, 18వ డివిజన్ ఇన్‌చార్జ్ భాను ప్రకాష్ రెడ్డి, 38వ డివిజన్ ఇన్‌చార్జ్ అలీమ్, 38వ డివిజన్ నాయకులు ఖలీల్, బషీరా, సునీల్, ఎస్.దాని, ముక్తిఆర్, గయాజ్ సుభాని, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మేనని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజాకుమారి తెలిపారు. శనివారం మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంచి సమాజాన్ని నెలకొల్పేందుకు తల్లి తన బిడ్డలను సరైన దారిలో నడిపిస్తూ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు తన జీవితాన్ని త్యాగం చేసేది అమ్మేనని తెలిపారు. బిడ్డకు కష్టం వచ్చినా నష్టం వచ్చిన తల్లడిల్లి పోయేది తల్లి అలాంటి తల్లి ప్రేమ అమర ప్రేమగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ షకీల అంగన్వాడి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఆత్మీయ ఆహ్వానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి ఆత్మీయంగా ఆహ్వానాన్ని అందించారు. ఈనెల 14వ తేదీన జరగనున్న కళ్యాణోత్సవ కార్యక్రమానికి తప్పక హాజరు కావలసిందిగా అంకనపల్లి ఓబులరెడ్డి బోగిరెడ్డి నరసింహారెడ్డిలతో కలిసి ఆయనకు విజ్ఞప్తి చేశారు.

## ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఐవీఆర్ఎస్ కాల్స్‌పై శనివారం డిప్యూటీ ఎంపీడీవో కరిముల్లా అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు తప్పనిసరిగా వ్యక్తిగత వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. ఆ కేంద్రాల్లో సిబ్బంది వర్మి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. మండలంలోని ఉదయగిరి గండిపాలెం అప్ప సముద్రం అయ్యా వారి పల్లి పంచాయతీలను మోడల్ ఐవీఆర్ఎస్ గ్రామాలుగా ఎంపిక చేశారన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు సైన్స్ అవగాహన శిక్షణ తరగతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** జన విజ్ఞానగ వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఇండియన్ రెక్టాసోసైటీ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ వారి చేతుల మీదుగా కావలి రూరల్ మండలం పదవ తరగతి 2025 పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన సర్వాయిపాలెం చెందిన విద్యార్థిని కుమారి జోత్స్న 600 మార్కులు గాను 592 మార్కులను సాధించి ప్రతిభను సాధించిన సందర్భంగా నగదు బహుమతి ఇచ్చి సత్కరించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అభినందించారు. ఈ శిక్షణ తరగతులు డాక్టర్ కాలేశా భాష శాస్త్రయ దృక్పథం, ప్రజాసైన్స్ ఉద్యమ నిర్మాణం తదితర విషయాల మీద చాలా చక్కగా అవగాహన చేస్తూ వివిధ ఆడియో, వీడియో, డెమో క్లిప్పింగ్స్‌తో బోధిస్తూ సభ్యులు ప్రశ్నించే విధంగా ప్రశ్నలు అనుమానాలు చాలా చక్కని ఉదాహరణ ద్వారా నివృత్తి చేస్తూ వాస్తవిక ప్రపంచంలో ప్రతినిత్యం ప్రజలు పాటించే ఆచార వ్యవహారాలు సమాజ కట్టుబాట్లు ఆహార పలవాట్లు ప్రకృతిలో జరుగుతున్న మార్పుల ద్వారా మనం నేర్చుకోవాల్సిన విషయాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మాదాల రాము, రాష్ట్ర నాయకులు ఎన్.శంకరయ్య, ఏ. విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి పి.జానకిరామ్, లోక్సత్తా రాష్ట్ర కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యురాలు బి.శ్రీదేవి, యుటిఎఫ్ నాయకులు కావలి పట్టణ విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హరినాథ్, శారద విశ్రాంతి ఉపాధ్యాయురాలు హరినారపురెడ్డి, గాదిరెడ్డి మురళీకృష్ణ, కే.జాన్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లులను ప్రేమించాలి

▶ సామాజిక వేత్త మలకొండ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** సమాజంలో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించి ఆదరించాలని శనివారం తల్లికి వందన కార్యక్రమాన్ని జనతా పేట అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త మలకొండరెడ్డి పాల్గొని మాట్లా డుతూ.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా వృద్ధాప్యంలో వారిని గౌర వంగా చూసుకోవాలని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే రక్షణగా లోక్ అదాలత్ ద్వారా సహాయ సహకారాలు అంది స్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జన్మనిచ్చిన తల్లులను అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను చేత పాత పూజ నిర్వహించి గౌరవించారు. అలాగే తల్లులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే.స్వర్ణ కే.సునీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన గడ్డివాము



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం పేడూరు గ్రామం కొలిదిబ్బ గిరిజన కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఎంబేటి రవి సుమతి కుటుంబం కొలిదిబ్బ గిరిజన కాలనీలో నాలుగు పాడి గేదెలు పెట్టుకుని జీవనం సాగి స్తున్నారు. వారు ఇటీవల వరి కోతలు అనంతరం 10 ఎకరాల గడ్డి కొనుగోలు చేసి గడ్డివాముగా నిర్మించుకొని పశువుల మేతకు గడ్డిని వాడు కుంటూ గేదెల ద్వారా వచ్చే పాలు అమ్మి జీవనం సాగిస్తున్నారు. ఏమైందో తెలియదు గానీ అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగి గడ్డివాము కాలి బూడిదయింది. విషయం తెలుసుకున్న గ్రామ స్తులంతా వచ్చి ఇళ్లలోకి మంటలు వ్యాపించకుండా నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు. ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితులు రవి సుమతి మాట్లాడుతూ.. ప్రమాదంలో సుమారు 50వేల రూపాయలు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డివామి దగ్ధం అవడంతో తమకు జీవనోపాధి ఎలా అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ క్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు ఆర్థిక సహాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మారుబోయిన రాజ మోచర్ల రాదయ్య శేఖర్ తదితరులు ఉన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న రామిరెడ్డి సతీమణి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ మూడవ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శనివారం కావలి పట్టణంలోనే లేక్యు హొటల్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పంచాయతీల వర్గీకరణపై అధికారులు కసరత్తు




**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పంచాయతీల వర్గీకరణపై అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. జనాభా, ఆదాయాన్ని బట్టి పంచాయతీల వర్గీకరణకు కసరత్తు మొదలైంది. జిల్లాలో 772 పంచాయతీలను నాలుగు విభాగాలుగా విభజించి గ్రేడ్లను బట్టి అర్హులైన వారిని కార్యదర్శులుగా నియమించనున్నారు. అధికారులు జిల్లాలోని గ్రామ పంచాయతీలను నాలుగు కేటగిరీలుగా విభజించి ప్రతిపాదనలను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కు పంపనున్నారు. ఇందుకు సంబంధించి కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం. కేటగిరీ వారీగా పంచాయతీలను విభజించి ఈనెల 13వ తేదీ లోపల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నారు. వారి వార్షిక ఆదాయం కోటి రూపాయలు మించినా, పదివేల జనాభా ఉన్న గ్రామపంచాయతీలు స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా ఉంటాయి. వీటికి డిప్యూటీ ఎంపీడీఓ స్థాయి అధికారులను పంచాయతీ కార్యదర్శులుగా నియమిస్తారు. అదేవిధంగా 4వేల నుంచి 10 వేల జనాభా లేదా వార్షికాదాయం 50లక్షల నుంచి కోటి ఉన్న, ఆ పంచాయతీకి హెడ్ క్వార్టర్‌గా మండల కేంద్రం ఉంటే గ్రేడ్ వన్‌గా పరిగణిస్తారు. 2వేల నుంచి 4వేల లోపు జనాభా ఉండే పంచాయతీలు గ్రేడ్ టు పంచాయతీలు కానున్నాయి. 2వేల లోపు ఉండే పంచాయతీలన్నీ గ్రేడ్ 3 పంచాయతీలుగా పరిగణిస్తారు. పంచాయతీ లవర్గీకరణ పై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# 50శాతం రాయితీతో పశు దానా పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఉదయగిరి, కుర్రపల్లి, గండిపాలెం, పశు వైద్య శాలల పరిధిలోని పాడి రైతులను దృష్టిలో ఉంచుకొని పశువుల ఆరోగ్యం, ఉత్పత్తిని కాపా డేందుకు 50శాతం రాయితీపై పశు దానాలు పంపిణీ చేయనున్నట్లు పశు వైద్యాధికారులు అనూష, వినయ్‌లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా పశు వైద్యశాలలకు 140 బ్యాగులు అందుబాటులో ఉన్నాయని 50 కిలోల దాన సంచి ధర 1110 కాగా రాయితీ పోను రైతులు 555 రూపాయలు చెల్లించాల న్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులు ఈ దానాకు అర్హులు అన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో మసీదు పల్లెలో పంచాయతీ నిధులు 4లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి శనివారం శాస్త్రవేత్తంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం దూర ప్రాంతానికి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొనిందని తాగునీటి సమస్యను పంచాయతీ సర్పంచ్ చేజర్ల నాగరత్నమ్మ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆమె స్పందించి నాలుగు లక్షలు పంచాయతీ నిధులు మంజూరు చేసిందన్నారు ఆ నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి శ్రీనివాసులు ఇంజనీరింగ్ సహాయకులు వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 18 మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం అర్బన్ పిఈఎస్ ఆస్పత్రిలో శనివారం పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు బాధపడుతున్న వారు వంద మందికి పైగా పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటు న్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్స కు అర్హులు అయితే వారికి అధునాతన సాంకేతికతో పిఈ ఎస్ ఆసుపత్రి నందు చికిత్సను అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వందమందిలో 18 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికి ఈశ్వరం సోమశేఖర్ శాస్త్రి కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లు చేసినారు. వారి కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ డైరెక్టర్ సెల్వం అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శివ తేవర్, డా. కృష్ణమూర్తి, శివ ప్రసాద్, అనిల్, పిఆర్‌ఓ ధనశేఖర్, విజయ్, సిబంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పెట్రోల్ తాగిన మందుబాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఇంట్లో బాటిల్‌లో ఉన్న పెట్రోల్‌ను మద్యంగా భావించి సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి మందు బాబును పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## అమెరికాలో గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన జ్యోతి కృష్ణ

**చిత్తూరు, మేజర్‌న్యూస్ :** గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లికి చెందిన జ్యోతి కృష్ణ అమెరికాలోని టాప్ యూనివర్సిటీలో ఎమ్మెస్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతికృష్ణను జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు అభినంద నలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతి కృష్ణ తండ్రి తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడు జ్యోతి కృష్ణ చిన్న వయస్సు నుండి చదువు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత విద్య కోసం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమెరికాలోని టాప్ యూనివర్సిటీ మిచిగాన్ యూనివర్సిటీలో చేరడం జరిగింది అన్నారు. జ్యోతి కృష్ణ ప్రస్తుతం మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జ్యోతి కృష్ణను ఇంజనీరింగ్ పూర్తి చేసిన సందర్భంగా మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి గ్రామంలో శ్రీధర్ యాదవ్ కుమారుడిని అభినందించి స్వీట్లు పంచిపెట్టి సంబరంలో జరుపుకున్నారు.

## యుద్ధం విజయవంతం కావాలని బీజేపీ పూజలు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిలో అమాయ కులైన 26 మంది భారతీయ హిందువులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు అకృత్యాలకు దీటుగా, మన భారత దేశం ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రభుత్వం మే 7వ తేదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా 100 మంది ఉగ్రవాదులను హతమార్చడం జరిగింది. యుద్ధంలో విజయవంతం కావాలని, భారతీయ సైనికులు, దేశ సరిహద్దు గ్రామాలు ప్రజలు భారతదేశ మొత్తం క్షేమంగా ఉండాలని శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయంలో పూజలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కండ్రిగ ఉమా, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాసింగ్, స్థానిక ప్రజలతో భాగస్వాములై పూజలను నిర్వహించారు.

### ప్రీమియర్ లీగ్

## క్రికెట్ పోటీలు ముగింపు

పలమనేరు మేజర్ న్యూస్: పలమనేరులోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారంతో ముగిశాయి. ఐదు జిల్లాలు అనగా చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, సత్య సాయి, వైయస్సార్ జిల్లాల నుండి మొత్తం కె 5 క్రికెట్ టీములు ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొన్నాయి. 8వ తేదీ గురువారం, శుక్రవారం, శనివారం లలో మదర్ థెరిసా సీబీఎస్సీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము, పాలిటెక్నిక్ లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ పోటీలలో విజేతలుగా మొదటి స్థానంలోనూ వైయస్సార్ జిల్లా వేంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రెండవ స్థానంలోనూ విజేతలుగా నిలిచారు. మొదటి స్థానం సాధించిన టీముకు 20,వేలు రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన టీం కు 15,వేలు నగదు బహుమతిగా కళాశాల యాజమాన్యం వారు అందించారు. విజేతలుగా నిలిచిన టీములకు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆర్గనైజర్లు కృష్ణారెడ్డి, శ్రీరామమూర్తి, లోకేష్, అధ్యాపకులు అభినందించారు.

### జాతరలో శాంతి భద్రతలు

## పరిరక్షణకు చర్యలు తీసుకోండి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారంలో సంవత్సరం నిర్వహించే శ్రీ కాళహస్తి పట్టణం బిపి అగ్రహారం గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి కి జాతర కమిటీ సభ్యులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. మే నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీ అగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.

# నగరంలో పలు పార్కులను ప్రారంభించిన మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీల్లో వున్న అన్ని పార్కులను పూర్తిస్థాయి వసతులతో ఆధునీకరించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం నెల్లూరు నగరంలోని మూడో డివిజన్ సమీపంలోని సింహపురి కాలనీ వద్ద ఆధునికరించిన ఎన్టీఆర్ పార్కును, చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్కును మంత్రి ప్రారంభించారు. పార్కులో 8 లక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండోర్ జిమ్ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు. చిన్నారుల సంతోషాన్ని చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో ఆధునికరించి ప్రారంభిస్తున్న ఒక్కొక్క పార్కులో పిల్లల కేరింతలు, ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతృప్తిగా ఉందని చెప్పారు. మరో పది రోజుల్లో మిగిలిన పార్కులను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. నగరంలోని 54 పాఠశాలల్లో కూడా ప్లే ఎక్విప్మెంట్, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు, సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. త్వరలోనే నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వుందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఇప్పుడిప్పుడే ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.









## శ్రీహరికోటలో భద్రతా చర్యలపై మాక్ డ్రిల్



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల కొనసాగుతున్న నేపథ్యంలో ఇస్రో కేంద్రాల్లో భద్రతను మరింత బలోపేతం చేయాలని ఇస్రో అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా శనివారం శ్రీ హరి కోట లోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్. (షార్)లో మాక్ డ్రిల్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సి.ఐ.ఎస్.యఫ్. డిఐ.జి. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో సి ఐ.ఎస్.యఫ్. క్విక్ రెస్పాన్స్ టిం. మరియు. స్టేట్ పోరీస్, సి ఐ.ఎస్. యఫ్.సీనియర్ కమాండెంట్ సంజిత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్లు నిధి, సంచిత్, సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఎస్.ఐ. శ్రీకాంత్,ఐబి. అధికారి చిరాగ్, మరియు మెరైన అధికారులు భద్రతా చర్యలను సమీక్షించారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండ పని మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, ముఖ్య కార్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు యాదవ్, కృష్ణ స్వామి రాజు, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పివి రావు జయంతి



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ పివి రావు 76వ జయంతి వేడుకలు శనివారం పెద్దపంజాణి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపంజాణి మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పివి రావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి మాలల ఐక్యత మరియు మాలల చైతన్యం కోసం అనేక పోరాటాలు చేసి, వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని మాలల ఐక్యత కోసం పివి రావు చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. పివి రావు అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదోటి రెడ్డప్ప, దాసనంపల్లి శివయ్య,మీసాల జయప్ప పెద్దపంజాణి తిప్పయ్య,కేశవులు సుబ్రహ్మణ్యం, నాగరాజ,రంగప్ప, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యాచకుడు మృతి

### అంత్యక్రియలు నిర్వహించిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని రంగబాబు సర్కిల్ వద్ద ఓ యాచకుడు శుక్రవారం అనారోగంతో ఇబ్బంది పడుతుండగా స్థానికులు 108 ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమం కావడంతో శనివారం మృతి చెందగా పలమనేరు సి.ఐ. నరసింహ రాజు సూచనల మేరకు ఆ శవానికి శనివారం గాంధీనగర్ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో హెల్పింగ్ హ్యాండ్స్ శివ,శక్తి ప్రసాద్, మురుగ, హరి తదితరులు పాల్గొన్నారన్నారు.



## భారత సైన్యానికి మద్దతుగా ప్రదర్శన

**పలమనేరు మేజర్ న్యూస్:** భారత సైన్యానికి,ప్రభుత్వానికి మద్దతుగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. శనివారం కళామందిరం నుండి జాతీయ రహదారి వరకు ప్రదర్శన నిర్వహించి జాతీయ రహదారిలో మానవహారం ఏర్పాటు చేసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు మాట్లాడుతూ... శాంతికాముకమైన భారతదేశం ఇతరులు కవ్విస్తే మాత్రం ఐక్యంగా ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. సంస్థ కార్యదర్శి పుష్ప,గుణశేఖర్, సీతారామయ్య,నరేంద్రబాబు భార్గవి, దేవేంద్ర,నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాగరమాల జాతీయ రహదారి బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

### - సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సాగరమాల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించడం తోపాటు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. శనివారం నాయుడుపేట మండలంలోని కాపులూరు వద్ద నిర్మాణంలో ఉన్న సాగరమాల జాతీయ రహదారిపై బాధిత రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాగరమాల జాతీయ రహదారి భూముల సేకరణ సందర్భంగా అధికారులు భూములు కోల్పోయిన ప్రతి రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సాగరమాల జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కావస్తున్న తమకు నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ పరిధిలో 24 మంది రైతులు ద్వారా 10 ఎకరాల 30 సెంట్లు భూమిను జాతీయ రహదారి నిర్మాణం కోసం అధికారులు సేకరించారని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ సందర్భంగా కోత దశలో ఉన్న పంటలను సైతం నిర్మాణదారులు ధ్వంసం చేయడంతో తమ నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొన్నగంటి గోవర్ధన్ 75 సెంట్లు, ఆమూరు అన్నపూర్ణమ్మ 75 సెంట్లు, సాలాపతి కృష్ణయ్య కుటుంబ సభ్యులకు సంబంధించి మూడు




ఎకరాలు, అంగలగుంట అశోక్ 50 సెంట్లు, కే గంగయ్య 50 సెంట్లు, మానంబాక శ్రీరాములు 50 సెంట్లు, గోనెపల్లి వెంకటస్వామి 50 సెంట్లు, దుప్పల వెంకటేశ్వర్లు 75 సెంట్లు, పొన్నగంటి పాపమ్మ ఒక ఎకరా,పొనగంటి సులోచన 50 సెంట్లు, గోనుపల్లి ఆదయ్య 50 సెంట్లు భూమి తో పాటు 24 మంది రైతులు 10 ఎకరాల 30 సెంట్లు భూములను సాగరమాల జాతీయ రహదారి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు సాగరమాల జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బిఎస్సీ (ఎంపిజీ) నందు జి.భవాని- 9.30 పాయింట్స్, ఎం.అర్చన 9.02 పాయింట్స్, బిబిఏ నందు జీ.వర్ష -9.02 పాయింట్స్, ఎం.ప్రతిక్ష -9.0 పాయింట్స్, బీకాం( సీఏ )నందు పి.నిత్యలక్ష్మీ -8.91 పాయింట్స్, బీ.పీ దివ్యశ్రీ - 8.92 పాయింట్స్, ఎల్.గుణవతి - 8.47 పాయింట్స్, బిఎస్సి (బిజెడ్సి) నందు ఎస్.విగ్నేష్ - 8.92 పాయింట్స్, కే.ప్రవళిక- 8.63 పాయింట్స్ మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా ఫిజిక్స్లో 8 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్లు, స్టాటస్టిక్స్ లో ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్లు, కాస్ట్



కంట్రోల్ టెక్నికల్స్‌లో ముగ్గురు విద్యార్థులు 10కి 10 పాయింట్స్, మ్యాథ్స్ లో ఇద్దరు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్, మేనేజ్మెంట్ అకౌంట్లో ఒకరు పదికి పది పాయింట్స్ మార్కులు సాధించాలని తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధారాణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



G Kusuma B.Com(9.15) | D Karishma Taj BCom(9.25) | V.S. ASWINI BSC(9.16) | K ROHINI BSC(9.16) | B CHANDU B.B.A(9.03) | S Maheen B.B.A(9.17)

## మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు మేజర్‌న్యూస్:** 2025 మే 10వ తేదీన విడుదలైన ఎస్ వి యూనివర్సిటీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ థెరీసా కళాశాల విద్యార్థులు బీకాం నందు డి. కరిష్మా తాజ్(9.25)వి వసంత కుమార్(9.19)జి. కుసుమ(9.15) బి బి ఏ నందు ఎస్. మహీన్( 9.17) బి. చందు(9.03) బి ఎస్ సి నందు కె. రోహిణి( 9.16) వి.ఎస్. అశ్విని( 9.16) ఎస్. సాజిదా బేగం(9.13) ఎస్.వర్షిత(9.02) ఏ.విష్ణు (9.01) బి సి ఎ నందు ఏ. తనుజ( 9.12) శ్రావణి(8.93) జి ఎస్ జి పి ఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బీకాం, బి బి ఏ, బీఎస్సీ, బి సి ఎ, మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ నందు 265 డిస్టింక్షన్లు 75 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనరని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం. సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, వారిని అభినందించారు.

## రూ.5లక్షల ఇన్సూరెన్స్ మంజూరు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలు మేరకు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం రాజుల పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మధు ప్రమా దవశాత్తు మరణించడంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉం డడంతో ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలను వారి కు టుం బానికి చెందిన మల్లీశ్వరమ్మకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డివారి గురవారెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు నైనారు పున్నారావు. ఎక్స్ ఏఎం సి చైర్మన్ చెంచయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ చంద్ర శేఖర్ గురప్ప నాయుడు జగదీష్ నాయుడు మురగయ్య శేషం నాయుడు వెంకయ్య అందించారు.

## ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల

**పలమనేరు మేజర్‌న్యూస్:** గంగవరం మండలం, సాయినగర్, నందు గల ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం వెలువడిన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల నందు పలమనేరు పట్టణంలోనే అత్యధిక మార్కులు ( జిపిఏ ) సాధించారు. బిఎస్సి నందు పి. హాసిని 9.75, వి. గౌతమి 9.3, వై.పావని 9.2, బి జెడ్ సి నందు ఎం. అఫ్నాజ్ 9.20, వి. లావణ్య 9.10, %ూ%. రూప 8.9, బి బి ఏ నందు కే. హారిక 9.2, ఈ. మధురవాణి 9.0, జి తేజశ్విని 8.82, . %దీ.జశీఎ% నందు బీ. రోహిణి 9.1 %ూ%.సమీనా 9.0 , యు. సీమ 8.82 జిపిఏ లతో పలమనేరు పట్టణంలో అత్యధిక జిపిఏ లు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మార్కుల సాధనకు తోడ్పడిన అధ్యాపక బృందాన్ని ఎం.వీ. ఆర్ డిగ్రీ కళాశాల కరెస్టాండెంట్ ఎం.వీ.ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ, అభినందించారు. కళాశాల మొత్తం మీద 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకార్వేటి నగరం చెందిన పావులూరు దీనా కుమారి మునికృష్ణ వారి పుత్రిక తపస్విని జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీతారామపురంలో టీడీపీ జెండా ఎగిరేలా చేస్తా

- పార్టీలో వ్యక్తిగత అజెండాలు ఉండవు
- టీడీపీ అజెండాను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థలు జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికలు వచ్చే సమయానికి సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా చేస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎంపిక కార్యక్రమంలో భాగంగా పబ్బులేటిపల్లి సర్పంచ్ మద్దినేని ఆదెయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పతనావస్థకు చేరిందని తెలిపారు. రానున్న 2029 ఎన్నికల నాటికి 40 వేల మెజార్టీతో మరల తాను ఎమ్మెల్యే గెలుస్తానని తెలిపారు. పార్టీ పదవులు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత అజెండా పక్కన పెట్టి రాష్ట్ర పార్టీ అజెండాను జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే మనందరి కర్తవ్యం అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను నిర్వీరం చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని మరిచి రాజారెడ్డి రాజ్యాంగం నడిపారని అందుచేతనే అనేకమంది జైలు పాలు అయ్యారన్నారు. పార్టీ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి తెలుగుదేశం పార్టీ లో చేరే విధంగా చూడాలని తెలిపారు. మండల స్థాయిలో చాలామంది నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, వంటి నాయకులతో మాట్లాడి మండల నాయకత్వంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తెలుగుదేశం నాయకులు చింతల శీను, కప్పా ప్రభాకర్ రాజు, ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, నాయకత్వంలో మండలంలో బలంగా ఉందని వీరి నాయకత్వాన్ని అందరూ బలపరచాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పరుగులు తీసే విధంగా గ్రామ కమిటీలు పనిచేయాలని తెలిపారు. పదవులు రానివారికి మలి విడత పదవుల్లో అవకాశాలు వస్తాయని తెలిపారు. ఒకసారి పదవిలో కొనసాగిన వారు మరోసారి వారి పనితీరు బట్టే ప్రమోషన్ ఉంటుందని, లేకపోతే కొత్తవారికి అవకాశాలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని వేంచేసియున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శనివారం అష్టమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అభిషేక పూజా కార్యక్రమాలులో ఎమ్మెల్యేకాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఫణేంద్ర స్వామి ఎమ్మెల్యే కాకర్ల. సురేష్‌కు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామివారి దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులతో మాట్లాడి ఆలయంలో స్వామివారికి జరుగుతున్న పలు కార్యక్రమాలు విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గూడా నర్సారెడ్డి వి.వెంకటసుబ్బారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, వింజమూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్ నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు దేగ మధు యాదవ్, తెలుగుదేశం మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, శివాలయ కమిటీ సభ్యులు పొన్నూరు ప్రకాశం, కటకం రమేష్, కటకం ప్రసన్న, ఇతర నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవాలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో జరుగుతున్న శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీపెనుశీల లక్ష్మీ నరసింహస్వామి శనివారం హంసవాహనంపై సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## హంస వాహనంపై ఊరేగిన దేవ దేవుడు

కొనలోని అలంకార మండపంలో హంసవాహనాన్ని వివిధ రకాల పుష్పలతో అలంకరించి అందులో లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మీ అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి, ప్రత్యేకంగా అలంకరించి మేళాతాళాలు, వేదమంత్రాలు, వేద పారాయణం అర్చకులు చదువుతుండగా శ్రీవారు హంస వాహనంలో కోన మాడ వీధుల్లో విహరిస్తూ పారువేట మండపం వరకు క్షేత్రోత్సవం నిర్వహించారు. భక్తులు కాయకర్పూరం సమర్పించుకొని మొక్కలు చెలించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్రెడ్డి, తంతంతంతపీర్ల సోమయ్య యాదవ్, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితుడు రామానుజాచార్యులు, ఆర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, వర్ధన్ స్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ సేవలను దేశం మరువదు

- బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన సైనికుడు మురళి నాయక్ దేశ రక్షణలో తన ప్రాణాలను అర్పించడం విషాదకరమని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేయడం ప్రతి భారతీయుడి గర్వించదగిన విషయం. మురళి నాయక్ లాంటి వీరయోధుల త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. దేశ రక్షణ కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ వృథా కావు. ఆయన అమరులైనా, ప్రజల హృదయాల్లో సజీవంగా కొనసాగుతారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని అన్నారు.

### ప్రచార ఆర్భాటాలు తప్పా..

# మంత్రి నారాయణ నెల్లూరుకు చేసిందేమీ లేదు..

## వైసీపీ జిల్లా యువజన అధ్యక్షుడు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ధ్వజం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మంత్రి నారాయణకు పబ్లిసిటీ పిచ్చి పట్టుకుందని అందుకే భగత్ సింగ్ కాలనీలో 1400 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నామని డప్పు కొట్టుకుంటున్నాడని వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున విమర్శించారు. శనివారం సీటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో భగత్ సింగ్ కాలనీకి వరదలు వచ్చిన సమయంలో తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చి కాలనీవాసుల పరిస్థితిని చూసి వరదల నుంచి శాశ్వత రక్షణ కల్పించేలా 100 కోట్ల రూపాయలు రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలోనే అక్కడ 3500 కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వవలసిందిగా జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించడంతో.. వారందరికీ ఆరోజే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం వైసీపీ ప్రభుత్వంలోని 90శాతం రిటర్నింగ్ వాల్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ లోపల ఎన్నికలు రావడంతో పనులు కొంత ఆలస్యం అయ్యాయన్నారు. ప్రస్తుతం భగత్ సింగ్ కాలనీ వద్ద రిటర్నింగ్ వాల్ పనులు పూర్తి కావడంతో వైసిపి వాళ్ళకి ఈ క్రెడిట్ ఎక్కడ వెళ్తుందా అన్న భావనతో మంత్రి నారాయణ ఆగ మేఘాల మీద ఇళ్ల పట్టాల కార్యక్రమాన్ని తెరమీదకు తెచ్చారన్నారు. ఆరోజు వైసీపీ ప్రభుత్వంలో రిటర్నింగ్ వాల్ నిర్మాణం జరగకుండా బాధితులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఉంటే ఈరోజు మంత్రి నారాయణ పేద ప్రజలకు ఇళ్ళ పట్టాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టేవారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా అక్కడ స్థానికులకు ఇళ్లపట్టాలివ్వడం సంతోషకరమన్నారు 2019-24 ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ కాలంలోనే నెల్లూరు నగరంలో అభివృద్ధి జరిగిందని దీనికి తెలుగుదేశం పార్టీ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నెల్లూరులో పార్కుల మంత్రిగా పిలిపించుకునే నారాయణ వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన 13వ డివిజన్‌లోని మూడు పార్కులను తాను అభివృద్ధి చేసినట్టుగా బిల్డప్ ఇచ్చుకుంటున్నాడని అన్నారు. 13వ డివిజన్‌లో మూడు పార్కుల్లో వైసీపీ ప్రభుత్వంలోనే పూర్తిస్థాయిలో పనులు పూర్తయినప్పటికీ ఎన్నికల్లో టీడీపీ గెలిచిన తర్వాత మంత్రి నారాయణ ఆ పార్కులో పనిచేస్తున్న సిబ్బందిని బలవంతంగా తొలగించి. ఈరోజు ఆ పార్కులను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మళ్లీ 13వ డివిజన్‌లో తన పార్టీ నాయకులకు 50 లక్షల రూపాయల కాంటాక్ట్ పనులు అప్పగించి వారి నాయకులకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. ఒక్క పార్కుల అభివృద్ధి పనుల్లోనే ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంటే.. మిగిలిన పనుల్లో మంత్రి నారాయణ ఇంకా ఎంత అవినీతికి పాల్పడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నెల్లూరులో తాము చేసిన అభివృద్ధి పనులకు రంగులు వేసుకోవడం తప్ప మంత్రి నారాయణ ఒక్క అభివృద్ధి పనైనా చేశారా చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో నెల్లూరు నగరంలో తాము చేసిన 100 అభివృద్ధి పనులు చెప్పేందుకు మేము సిద్ధంగా ఉన్నామని 2014-19.. ఐదేళ్ల కాలంలో మంత్రి నారాయణ సక్రమంగా చేసిన ఒక్క అభివృద్ధి పనినైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. మేము శంకుస్థాపన చేసి పనులు పూర్తయిన నిర్మాణాలకు తెలుగుదేశం పార్టీ నేతలు రిబ్బన్ కట్ చేసుకుంటున్నారే తప్ప వారు సొంతంగా చేసింది ఏమీ లేదన్నారు. నిజంగా టీడీపీ నేతలు ప్రజలకు మంచి చేసే వారైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి లాంటి పథకాలు అమలు చేసి అప్పుడు టీడీపీ నేతలు మాట్లాడాలని హితవు పలికారు.